

## సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ ఆకస్మిక మృతి

8లో..

- గుండెపోటుతో ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన పాత్రికేయుడు
- 16 ఏళ్లుగా ఆంధ్రజ్యోతిలో సేవలు

వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 30
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
అక్టోబర్ 14, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



# అయ్యో.. సురేఖ

- వరుస ఘటనలతో ఉక్కిరిబిక్కిరి
- సొంత జిల్లాలో వర్గపోరు
- బీసీ బిడ్డపై కుట్రలు, కుతంత్రాలు
- తప్పులు చేసేలా రెచ్చగొడుతున్న రెడ్డి వర్గం
- అధిష్ఠానానికి చేరుతున్న ఫిర్యాదులు







## వెంటాడుతున్న వివాదాలు

వరంగల్ 'తూర్పు'లో బీసీ ముద్దు బిడ్డ, మంత్రి కొండా సురేఖ జోష్ ను తగ్గించేందుకు కుయుక్తులు పన్నుతున్నారా..? కావాలనే రెచ్చగొట్టి తప్పులు చేయిస్తున్నారా..? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం వద్ద ఆమెకున్న ఇమేజీని జీర్ణించుకోలేక పోతున్నారా..? ప్రతీది రాజకీయం చేయడం ద్వారా ప్రయోజనం పొందాలని చూస్తున్నారా..? అన్న ప్రశ్నలకు ఔననే సమాధానం వస్తోంది. ప్రజల మనిషిగా, కార్యకర్తల పక్షపాతిగా గుర్తింపు ఉన్న మంత్రి కొండా సురేఖపై స్థానికంగా ఉన్న రెడ్డి నేతలంతా ఒక్కటై ముప్పేట దాడికి దిగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇది కాంగ్రెస్ కుటుంబ సమస్య.. దీనిని అధిష్ఠానం వద్దే తేల్చుకుంటామంటూ ఒకవైపు ప్రకటనలు చేస్తూనే లోపాయికారిగా సురేఖపై కుట్రలు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రిగా ఆమెకున్న ఇమేజీని దెబ్బ తీసేందుకు పావులు కదుపుతున్నారు. పొమ్మనలేక పొగ పెడుతూ చోద్యం చూస్తున్నారు. అక్కరలేని వివాదాల్లో ఆమెను లాగుతూ హైకమాండ్ దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే శాంతంగా ఉండే కొండా సురేఖ సైతం ఇటీవల చిన్న చిన్న విషయాలకే నోరు పారేసుకోవడం ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతోంది. అమెపై జరుగుతున్న కుట్రలను గమనిస్తూ కొంత సంయమనాన్ని పాటించాల్సిన అవసరం సురేఖపై ఎంతైనా ఉంది.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

వివరాలు2లో..

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి
- విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం



8లో..



2లో..

## యువతలో భక్తి భావం పెరిగింది

- 150 దేవాలయాల అభివృద్ధి
- రాష్ట్రంలోనూ పనులు ప్రారంభం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి అమ్మవారి దర్శనం

# అయ్యో.. సురేఖ



- వెంటాడుతున్న వివాదాలు
- వరుస ఘటనలతో ఉక్కిరిబిక్కిరి
- సొంత జిల్లాలో వర్గపోరు
- బీసీ బిడ్డపై కుట్రలు, కుతంత్రాలు
- తప్పులు చేసేలా రెచ్చగొడుతున్న రెడ్డి వర్గం
- అధిష్ఠానానికి చేరుతున్న ఫిర్యాదులు

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** బీసీ బిడ్డ..రాష్ట్ర మంత్రి కొండా సురేఖను వివాదాలు వెంటాడుతున్నాయి. వరుస సంఘటనలు ఆమెను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మంత్రిగా ఉంటూ చేస్తున్న వ్యాఖ్యలు...నిర్ణయాలు వివాదాలను కొని పెడుతున్నాయి. సురేఖ శైలి ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతోంది. ఇప్పటికే నాగార్జున కుటుంబం పైన చేసిన వ్యాఖ్యలతో జాతీయ స్థాయిలో సురేఖ విమర్శలు ఎదుర్కొన్నారు. ఆమె దూకుడు కొత్త సమస్యలకు కారణమవుతోంది. మాజీ మంత్రి కేటీఆర్ ను టార్గెట్ చేసే క్రమంలో సమంత గురించి సురేఖ చేసిన వ్యాఖ్యల పైన పెద్ద దుమారమే చెలరేగింది. కేటీఆర్ అంశం పక్కకు పోయి..సురేఖ టార్గెట్ అయ్యారు. పరోక్షంగా ప్రభుత్వం, కాంగ్రెస్ లక్ష్యంగా మారాయి. ఆ తరువాత సురేఖ తన వ్యాఖ్యలను ఉప సంహించుకున్నా.. వివాదం మాత్రం సమిసిపోలేదు. సురేఖపైన హీరో నాగార్జున పరువునష్టం దావా వేశారు. అదే విధంగా కేటీఆర్ సైతం సురేఖపై కేసు వేశారు.

### సొంత జిల్లాలోనూ..

సొంత జిల్లాలోనూ వర్గ పోరు కొండా సురేఖను సతమతం చేస్తోంది. స్వపక్షమే ఆమెకు విపక్షమైంది. అటు రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఇటు ఇనుగాల వెంకట్రాం రెడ్డి అమెను పరేషాన్ చేస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారితో చేతులు కలిపి సురేఖపై ముప్పేట దాడికి దిగుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మంత్రిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్న ఆమె ప్రాభవాన్ని తగ్గించేందుకు కుట్రలు పన్నుతున్నారు. రెచ్చగొట్టి తప్పులు చేయిస్తున్నారు. తియ్యటి మాటలతో ఎమ్మెల్యేలు,



చైర్మన్ లు వారి పబ్బం గడుపుకొంటుండగా ఆమె మాత్రం కార్యకర్తలకోసం మంత్రి హోదాను మరిచి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతోంది. ఆమె అనుచరులకు జరుగుతున్న అన్యాయంపై ఆందోళన చెందుతోంది.

### రెచ్చకొడుతున్నారు..

వరంగల్ తూర్పుతోపాటు పరకాల నియోజకవర్గంలో కొండా కుటుంబానికి మంచి పట్టుంది. వారికోసం ప్రాణం ఇచ్చే కార్యకర్తలకు అక్కడ కొదువ లేదు. అయితే కావాలనే రెడ్లంతా కలిసి ఆమె సంయమనం కోల్పోయేలా రెచ్చకొడుతున్నారు. అనవసర వివాదాల్లోకి లాగి అబాసుపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. అయితే కార్యకర్తలకు ప్రాణం ఇచ్చే కుటుంబంగా గుర్తింపు పొందిన కొండా ఫ్యామిలీతో రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య విభేదాలు పోలీసు స్టేషన్ కు చేరాయి. మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే అన్నట్టుగా వార్ ఓ రేంజ్‌లో జరుగుతోంది. ఫ్లెక్సీలో ఫొటోతో మొదలైన వివాదం, తర్వాత ఫ్లెక్సీల చింపివేత, ధర్నాలు, దాడులు, అరెస్టుల దాకా వెళ్లింది. దీంతో మంత్రి రంగంలోకి దిగి పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం..సీఐ కుర్చీలో కూర్చోవడం మరో వివాదానికి కారణమైంది. తమ వారిని విడిచి పెట్టాలని మంత్రి హోదాలో సురేఖ చెప్పటం మరింత వివాదంగా మారింది. అదే సమయంలో ఆమె వర్గీయులు అక్కడకు భారీగా చేరుకుని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అధికారంలో ఉన్న సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేతో విభేదాల కారణంగా మంత్రి స్టేషన్ కు వచ్చి అధికారి కుర్చీలో కూర్చోవటం ఇప్పుడు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతోంది.

### సంయమనం పాటించాలి..

సురేఖ దూకుడు స్వభావం ఆమెతో పాటు పార్టీకి కూడా కొత్త సమస్యలను తీసుకొస్తోంది. సహజంగా మృదు స్వభావి, శాంత మూర్తి అయిన ఆమె ఇటీవలి కాలంలో అయిన దానికి, కాని దానికి నోరు పారేసుకోవడం సమస్యలకు కారణంగా మారుతోంది. వివాదాలకు పోవడం ద్వారా ఆమె ప్రాభవం దెబ్బతినే అవకాశం ఉంది. బీసీ వర్గాలపై ముప్పేట జరుగుతున్న దాడులను కూడా అమె గుర్తెరిగి పనిచేయాల్సిన అవసరం ఉంది. రాజకీయ చతురతతో వ్యవహరిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు రాష్ట్రంలోనే అత్యున్నతమైన మంత్రిగా పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. అనవసరమైన రాద్ధాంతాలకు దూరంగా ఉండడం ఇప్పటి పరిస్థితిలో ఆమెకు ఎంతో మేలు చేస్తుంది.

# యువతలో భక్తి భావం పెరిగింది

- 150 దేవాలయాల అభివృద్ధి
- రాష్ట్రంలోనూ పనులు ప్రారంభం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి అమ్మవారి దర్శనం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రతి పండుగలలో యువత భక్తి శ్రద్ధలతో పాల్గొంటున్నారు.. వారిలో భక్తి భావం పెరిగింది..యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే పెద్దలపట్ల గౌరవం, సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుస్తుందని కేంద్ర బొగ్గు గనుల మంత్రి  గంగపురం కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి వరంగల్ నగరానికి వచ్చిన ఆయన తొలుల భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బాహూకరించి ప్రసాదములు అందజేశారు.  అనంతరం ఈఓ, సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని మంత్రికి అందచేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల బీజేపీ అధ్యక్షులు రావు పద్మ, గంట రవికుమార్ సీనియర్ నేతలు డాక్టర్ విజయ చందర్, డాక్టర్ కాళీప్రసాద్, కీర్తి రెడ్డి, మర్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్ రెడ్డి, ప్రొఫెసర్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ  కూడా భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 150 దేవాయల్లో అభివృద్ధి పనులకు కొనసాగుతున్నాయని వెల్లడించారు. తెలంగాణలో జోగులాంబ, భద్రాచలం, రామప్ప, మల్కంపేట అమ్మవారి దేవాలయాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని గుర్తు చేశారు. అయోధ్య, వారణాసి దేవాలయాలతో పాటు పంచ దేవాలయాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేదవాడి ఇంట్లో టాయిలెట్ నుంచి మొదలు పెడితే చంద్రమండలంలో జాతీయ జెండాను నిలిపే వరకు బీజేపీ కృషి చేస్తోందన్నారు.

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి..:

## మంత్రికి టీఎన్జీవోస్ వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ప్రధాన డిమాండ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరారు. ఉద్యోగుల ఇన్ కం టాక్స్ పరిధిని కూడా పెంచాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. అనంతరం హనుమకొండ జిల్లా ఉద్యోగుల పక్షాన మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, హమీద్, రాజు, అనూప్, రాజీవ్, ప్రణయ్, మల్లేశం, హరినాథ్, ఆదర్శ్ కుమార్, మహబూబ్, అభిషేక్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



# వాహన మరమ్మతుల్లో జాప్యం వద్దు

### నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పారిశుద్ధ్య వాహన మరమ్మత్తులలో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో పారిశుద్ధ్య వాహన మరమ్మత్తులు, పెండింగ్, వాటి స్థితిగతులపై ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్షించి పటిష్టంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహన మరమ్మతులలో జాప్యంతో నగరంలోని చెత్త తరలింపులో ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున, రిపేర్ కోసం షెడ్డుకు వచ్చే వాహనాలను ఎప్పటికప్పుడు మరమ్మతులు పూర్తి అయ్యేలా శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులు సమష్టిగా పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, ఈఈలు నరేందర్, సంతోష్ బాబు, డీఈలు కార్తీక్ రెడ్డి, రాజ్ కుమర్, రంగారావు, సారంగం, ఐటి మేనేజర్ రమేష్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల అందజేత



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలుకుర్తి హవేలీ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ దుస్తులు పంపిణీ చేశారు. నిత్యం ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడతారని కొనియాడారు. వారి వల్లనే మన ప్రాంతాలు శుభ్రంగా ఉంటున్నాయన్న విషయం మరువరాదన్నారు.

## పిల్లులు, పాములకు ఆవాసంగా పరకాల లైబ్రరీ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని గ్రంథాలయంలో పాములు, పిల్లులకు ఆవాసంగా మారి అక్కడ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులకు దిన దిన గండంగా పరిస్థితి దాపురించింది. రోజూ భయాందోళనకు గురవుతూ ప్రిపేర్ అవుతున్నారు. ప్రతీ రోజు గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ కు చెప్పినా కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు అందులో ఆయారం గాయారం అన్నట్టు ఉంటది ఆయన వ్యవహారం. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరకాల లైబ్రరీలో సమస్యలు పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న లైబ్రేరియన్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరుతున్నారు.

## విప్లవ మేధావిని కోల్పోయిన భారతదేశం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సాయి బాబా లాంటి విప్లవ మేధావిని భారతదేశం కోల్పోయిందని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్, పీసీసీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మెంబర్ గగులోతు దస్రు అన్నారు. మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ సెంటర్ లో ప్రొఫెసర్ జీఎన్ సాయి బాబాకు దళిత, గిరిజన, విద్యార్థి, ప్రజా సంఘాలు జోహార్లు అర్పించాయి. ప్రొఫెసర్ సాయిబాబా అమలాపురంలోని ఒక పల్లెలో చదువుకోవడానికి స్కూల్ కూడా లేని స్థితిలో పుట్టి, మార్క్సిజం ప్రభావానికి లోనై ఆదివాసీ హక్కుల పరిరక్షణ క్రమంలో అంతర్జాతీయ ప్రచారానికి నాంది పలికారు. తన బాల్యం నుంచి ఇంతవరకు నడిచిన జీవిత క్రమాన్ని, ఎనిమిదేళ్లకు పైగా రాజ్య నిర్బంధానికి, అండమాన్ సెల్ లో కఠిన శిక్షకు గురై ఈ మార్చి నెలలోనే కోర్టు తీర్పుతో విడుదలై తీవ్ర అనారోగ్యంతో అసువులు బాసిన ప్రొపెసర్ సాయిబాబ నూటికి 95 శాతం వైకల్యంతోనే వ్యవస్థ అక్రమాలపై, వివక్షపై, నిర్బంధాలపై పోరాడి జీవితం చాలించారు. కమ్యూనిస్టు పార్టీల్లో తొలి నుంచి అగ్రవర్ణ నాయకత్వమే ఎందుకు కొనసాగుతోందన్న విమర్శకు, వందలాది సంవత్సరాలుగా ఘోర వివక్షకు బలవుతూ వచ్చిన దళిత ప్రజల చారిత్రక పరిమితి కూడా ఒక కారణమని, ఆ పరిస్థితిలో ఇవాళ మార్పు వస్తోందని, ఇంకా రావాలని, చివరి ఊపిరి ఉన్నంతవరకు ఉద్యమ గానాన్ని, సాహిత్య అధ్యయనాన్ని వదలని ఈ మాన్య మహనీయుడు సాయిబాబా అని తెలిపారు. కేవలం సాయి బాబా మెదడుతోనే బయటపడ్డ ఫాసిస్టు రాజ్యం, అలాంటిది సాయిబాబా ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, అడ్వకేట్ఆనంద్, మోహన్, అశోక్, ఎంపీటీసీ మన్నెమ్మ, పోలేపాక వెంకన్న, మంగీలాల్ నాయక్, భాస్కర్, హేచ్యానాయక్, బొమ్మేన అశోక్, కిరణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో ట్రాఫిక్ నియంత్రణేది..?

## రద్దీని కంట్రోల్ చేయలేకపోతున్న పోలీసులు

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని కొత్త బజారు, పాత బజారు మెయిన్ రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రతరంగా ఉన్నా యని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని దుకాణదారుల ముందు లారీలు నిలపడం గంటల తరబడి దుకాణదారుల సరుకులను అన్ లోడ్ చేయడం వలన మెయిన్ రోడ్లు బ్లాక్ అయి ప్రజలకు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. రోడ్లకు ఇరువైపున ద్విచక్ర వాహనాలు నిలపటం కొన్ని బ్యాంకుల ముందు, హాస్పిటల్లో ముందు మెయిన్ రోడ్ల పక్కలకు ఆపడం వలన పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇక ఆటోల విషయానికొస్తే ఎక్కడపడితే అక్కడ మెయిన్ రోడ్లపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం, దింపడం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యి. ఆటో వారిని కొద్దిగా పక్కకు జరగండని ప్రయాణికులు అడిగితే వారి తోటి గొడవ పడుతున్నారు. ఆటో యూనియన్ నాయకులను పోలీసు ఉన్నతాధికారులు పిలిపించి వారితో సంప్రదించి కొన్ని అడ్డాలను వారికి కేటాయిస్తే పట్టణంలో ఎక్కువ శాతం ట్రాఫిక్ ఇబ్బంది తొలగించినట్లువుతుందని పట్టణ ప్రజల అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో కొత్త బజార్, పాత బజార్లలో కూరగాయల మార్కెట్లు ఉన్న కూడా రోడ్లమీద కూరగాయల, పండ్ల దుకాణాలు పెట్టి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగజేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉదయం డ్యూటీకి రావడం, రోడ్ల మీద నిలబడటం ఒక్క ఆటోను కానీ, భవన నిర్మాణ కార్మికులను కానీ, పండ్ల దుకాణదారులనే కానీ, కూరగాయల వాళ్ళనే కానీ పక్కకు జరిపిన పాపాన పోవడం లేదు. ఇక ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్ జేబులో కూసోని కుయ్ కుయ్ అనే హారం ఇచ్చుకుంటూ పోతున్నా కూడా రోడ్లకు అడ్డంగా నిలబడ్డ ఆటోలే కానీ, ద్విచక్ర వాహనదారులే కానీ, తీసిన పాపాన పోవడం లేదు.



ఇలాంటప్పుడు ట్రాఫిక్ పోలీసులు ఉండి ఎందుకు? లేక ఎందుకు? ఈ ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రించాలని అనుకుంటే గంటల వ్యవధిలో పట్టణంలోని మెయిన్ రోడ్లు ట్రాఫిక్ నియంత్రణలో ఉండదా? ఉదయం రైల్వే ప్రయాణికులు పడే ఇబ్బందులు గమనిస్తే ఒకవైపు ఆటో వాళు,, మరోవైపు హెూటల్ వాళ్లు, రోడ్డు సైడ్ పండ్ల దుకాణం దారులు, భవన నిర్మాణ కార్మికులు వీరందరినీ దాటుకుని ట్రైన్ ఎక్కాలి. కొన్నిసార్లు ఈ ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ఫ్యామిలీలతో కలిసి వెళ్లే ప్రయాణికులకు రైలు మిస్ కూడా అవుతున్నాయి. పట్టణంలోని పర్మినెంట్ దుకాణదారులు తమ సరుకులను దింపుకోవడానికి తమ దుకాణాల ముందే పెద్ద పెద్ద లారీలను ఆపడం వలన ట్రాఫిక్ కు విపరీతమైన ఇబ్బంది జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణదారులు తమ సరుకులను దింపుకోవాలంటే ఊరు బయట లారీలు ఆపి అక్కడ వారి సరుకులు దింపుకొని ఆటోలలో తమ దుకాణాలకు చేర వేసుకోవాలి. మరి ఈ పరిస్థితి మహబూబాబాద్ పట్టణంలో ఉందా? ఇలాంటి వాటిని ఎవరు నియంత్రించాలి. ఇది ట్రాఫిక్ పోలీసు వారి డ్యూటీ కాదా? అయ్యా! జిల్లా ఎస్పీ? ఒక్కసారి మహబూబాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ని పరిశీలించి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ట్రాఫిక్ నియంత్రణ జరగదని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విజయదశమి విజయాలకు ప్రతీక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా సాయుధ దళ కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా దుర్గ అమ్మవారి పటానికి, శక్తికి రూపమైనటువంటి ఆయుధాలకు ఆయుధ కర్మాగారంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులుకు, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్ కార్ట్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ "ఓ"సిటీలోన ఎన్ఈసీసీ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన సోమవారం ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్టు అయిన ఎగ్ కార్ట్స్ స్కీమ్ వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అదేవిధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించుట జరుగుతుందన్నారు. కాబట్టి, లబ్ధిదారులందరూ ఈ స్కీమ్ ను సద్వినియోగం చేసుకొని మీరు ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు. ఎన్ఈసీసీ సీఓఓ డాక్టర్.అన్నామలై ఎజిల్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ లోని నిరుద్యోగ యువతకు ఒక ఉపాధి కల్పించడం కోసం చైర్ పర్సన్ ను ఒప్పించి వరంగల్ నిరుద్యోగ యువతకు ఈ ఎగ్ కార్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. కాబట్టి, ప్రదీప్ రావు ఆశయాలకు అనుగుణంగా మీరు వీటిని సద్వినియోగం చేసి మీరు మరొకరికి మార్గదర్శకంగా మారాలని కోరారు నెక్ ద్వారా ఎగ్ రూరల్ మార్కెటింగ్ కొత్తగూడెం జిల్లాలో ప్రారంభించాం అలాగే దాన్ని దేశవ్యాప్తం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# ఇష్టారాజ్యంగా మద్యం షాపుల నిర్వహణ

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని అన్నారం షరీఫ్, పర్వతగిరి పట్టణ కేంద్రంలో ఉన్న మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం7 గంటలకు అన్నారంలో రెండు మద్యం షాపులు ఓపెన్ చేశారు. దీంతో స్థానిక యూత్ సభ్యులు షాపుల ముందుకు వెళ్లి అడగగా వెంటనే షాపులు క్లోజ్ చేసి తిరిగి మళ్లీ షాపులు ఓపెన్ చేశారు. ఉదయం 10 గంటలకు షాపులు తీయాల్సి ఉండగా ఇష్టారాజ్యంగా మద్యం షాపు నిర్వాహకులు వ్యవహరిస్తున్నప్పటికీ స్థానిక ఎక్సైజ్ ఆఫీసర్లు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామస్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక పర్మిట్ రూముల నిర్వహణలో.. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టా రాజ్యాంగా నిర్వహిస్తున్నప్పటికీ... ఎక్సైజ్ ఆఫీసర్లకు తెలిసినా... వాటిపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. బ్రాండీ షాపులకు ఆనుకుని క్యాంటీన్లు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్ షాపులు నిర్వహించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆఫీసర్లు చర్యలు తీసుకోవడం లేదు. మద్యం షాపు నిర్వాహకులు క్యాంటీన్ల నిర్వాహకులు, కూల్ డ్రింక్స్ నిర్వాహకుల నుంచి రోజువారీగా రెంటల్ డబ్బులు వసూలు చేసుకుంటూ తమ అక్రమ వ్యాపారాలను మూడు పూవులు ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారనేఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక



పర్వతగిరి మెయిన్ రోడ్డుపై ఉన్న వెంకటేశ్వర తెలంగాణ వైన్స్, దుర్గశ్రీ వైన్స్ షాపుల ముందు రోడ్లపై వాహనాలు ఆపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ ఆఫీసర్లు, పోలీసులకు తెలిసినప్పటికీ వాళ్లు నెల నెల మామూళ్లు తీసుకుంటూ మద్యం షాపు ఓనర్లకు వత్తాసు పలుకుతున్నారని బహిరంగంగానే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం షాపుల యజమానులపై కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలి

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్,వాయిస్, డోర్నకల్ :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలి, సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రుల్లో గస్తీ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని మానుకోట ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అదేశించారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరును పరిశీలించేందుకు సోమవారం ఆకస్మికంగా సందర్శించిన ఆయన సీఐ రాజేష్ కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించిన తర్వాత పోలీస్ సిబ్బంది యూనిఫాం, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ లను పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రెసిప్షనిస్ట్ )రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు. సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే బాధ్యతలను అధికారులు సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎస్పీ చెప్పారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దని, ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని సూచించారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7గస్తీ నిర్వహించాలని సూచించారు. డీఎస్పీ తిరుపతి రావు, డీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ,సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వంశీధర్ సిబ్బంది ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక 58వ డివిజన్ ఎన్జీఓఎస్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాళ్ల లలితమ్మ మనుమరాలు నూతన ఫల పుష్పలంకరణ వేడుకలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, మండల ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు మేరీ నాయకులు తాళ్లపల్లి రవీందర్, సోషల్ మీడియా నాయకులు నేహాల్, ప్రసన్న తదితరులు ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

## ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం రియంబర్స్ మెంట్ విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వివరించడం తగదని ఏఐఎస్ బీ రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ ఆరోపించారు. గత మూడేళ్లుగా వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడం వలన డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ చదువు పూర్తైన సర్టిఫికెట్లు తీసుకోవడంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. మరోవైపు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక, అద్దె భవనాల కిరాయిలు కట్టలేక తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన అన్నారు. ఈ తీవ్ర సంక్షోభమైన పరిస్థితులలో ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా యూనివర్సిటీల పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంలో విద్యార్థులు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అందువల్ల తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే దిశగా చొరవ తీసుకుని , పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయనే రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ప్రజా వాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి కలెక్టర్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 22, పంచాయతీరాజ్3, ఎస్టీ వెల్ఫేర్ 3, మున్సిపల్2, సివిల్ సప్లై 2, వైద్య ఆరోగ్యశాఖ 2, బ్యాంకింగ్ 2, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (46) దరఖాస్తులు ఈరోజు వచ్చాయని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, డీసీఓ వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈవో నర్మద, బీసీ వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డీహెచ్ఓ మరియన్న, డీఏఓ విజయ నిర్మల, ఎల్డీఎం ఎస్ మూర్తి, వెల్ఫేర్ అధికారిణి వరలక్ష్మి, డీఎంసీఎస్ క్రిష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# గోమాతలకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్, కోటగుళ్లు :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసం ఉంటున్న హెచ్ఎండీఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# 16న మహాధర్నాను జయప్రదం చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 16న హైదరాబాద్ డైరెక్టరేట్ ఎన్ హెచ్ఎం రాష్ట్ర కార్యాలయం ముందు నిర్వహించనున్న మహా ధర్నాలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కు చెందిన ఎన్ హెచ్ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులు పాల్గొంటున్నట్లు ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రకటించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్స్ చేసి బేసిక్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పలు రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాలలో పర్మినెంట్ చేశారు. అదే మాదిరిగా అల్ క్యాడర్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంలో క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

# 'ఇందిరమ్మ కమిటీ' నియామకం



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే రీతిలో స్వర్గీయ ఇందిరమ్మ పేరిట ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం రెండో వార్డులో ఇందిరమ్మ కమిటి ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ ఒంటెరు చిన్న సారయ్య, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు బొచ్చు రవి, బొచ్చు మోహన్, మడికొండ లలిత, బొచ్చు కట్టయ్య, మడికొండ చందర్రావు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన



**వరంగల్ వాయిస్, ములుగు రోడ్డు :** ఎల్ ఐసీలో పెంచిన ప్రీమియం ధరలకు, ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ కు, పెంచిన ఇన్సూరెన్స్ పాలసీ ధరలకు వ్యతిరేకంగా సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎల్ఐసీ ములుగు రోడ్డు వరంగల్ -2 బ్రాంచి కార్యాలయం ముందు ఎల్ఐసీ ఏజెంట్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు పబ్బా రాజ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఐఆర్డీఏ నిర్ణయం ఏజెంట్లకు పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, ముఖ్య నాయకులు రాజిరెడ్డి, రవీందర్ రావు, యాకయ్య, కుమారస్వామి, శ్రీను, తిరుపతి, సురేందర్, కోటేశ్వరరావు, రమేష్, భిక్షపతి, రవిబాబు, శ్రావణ్, వెంకటేశ్వర్లు, తదితరులు సుమారు 100 మంది ఏజెంట్లు పాల్గొన్నారు.

# అరె క్షత్రియ యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో నూతనంగా ఆరె క్షత్రియ యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షుడిగా లాండిగే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా దేవనాడి నరేష్, ఉపాధ్యక్షుడిగా తిప్పారపు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైన ఆరె క్షత్రియ యువజన సంఘం అధ్యక్షుడు లాండిగే ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కార్యక్రమాలలో అరె క్షత్రియ యువజన సంఘం నుంచి స్వచ్ఛందంగా మాకు తోచినంత సహాయాన్ని అందచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాజకీయాలకు అతీతంగా పాల్గొంటామని తెలియజేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని యువకులు పాల్గొని వారికి తోచిన సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ విధంగా ముందుకు వచ్చిన యువతని అభినందిస్తూ పలువురు గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఆడెపు రాజేంద్రప్రసాద్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) వారి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి ప్రతిభా పురస్కార్-2024ను పురస్కరించుకొని డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాల నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజానికి, ప్రజలకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నన్ను సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పద్మశాలి సంఘ ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, కందగట్ల స్వామి పద్మశాలి జాతీయ అధ్యక్షుడు, సామంతుల శ్రీనివాస్ పోపా రాష్ట్ర అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మెన్‌గా పాషా బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరించారు. తొర్రూరు సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీపై మరిపెడ సబ్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు. సోమవారం ఏఈ పావనికి జైనింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు. ఆయన వెంట ఐఎన్ టీయూసీ డివిజన్ కార్యదర్శి వీరసోములు, స్వామి,రెడ్డి, రాష్ట్ర నాయకులు సికిందర్, సైదులు, మరిపెడ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## దీపావళి నరకాసుర వధకు ఏర్పాట్లు చేయండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 30న దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు అన్ని విధాల సదుపాయాల ఏర్పాట్లకు సహకరిస్తానని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారదకు వినతిపత్రం ఇవ్వగా పై విధంగా స్పందించారు. నరకాసుర వధ ఉత్సవాలను తిలకించడానికి దాదాపు 20 వేల మంది ప్రజలు హాజరవుతారని, ఉర్సు గుట్ట వద్ద గల కుడా ప్రాంగణంలో పెద్ద ఎత్తున విద్యుత్తు ఆధునిక సౌండ్ సిస్టంలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అధ్యక్షుడు మరుపల్ల రవి జిల్లా కలెక్టర్ ను కోరగా సంబంధిత అధికారులకు తెలియపరచి ఏర్పాట్లు చేయిస్తానన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, సంయుక్త కార్యదర్శి వనం కుమార్, సభ్యులు దూడ కొమురెల్లి, అన్న కుమారస్వామి, తౌటం నరసింహ గౌడ్, రామ్ ఉన్నారు.

## సుభాష్ గౌడ్ కుటుంబానికి మార్నేని పరామర్శ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భీమారం గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్, మిత్రుడు నాయకపు సుభాష్ గౌడ్ గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థీవ దేహానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# పూలే విగ్రహ విధ్వంసం ప్రజాపాలనపై దాడే

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరుసగా కొనసాగుతున్న మహనీయుల విగ్రహాల విధ్వంసాన్ని నిరసిస్తూ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంజాల రాజేందర్ నేతృత్వంలో బీసీ రాజ్యాధికార సమితి నాయకులు బీసీ, ప్రజాసంఘాలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ముక్త ఖంఠంతో నినదించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ మాట్లాడుతూ వరంగల్ లో మహనీయుల విగ్రహాల విధ్వంసం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గతంలో ఇదే ప్రాంతానికి చెందిన ఉర్సు ప్రాంతంలో విగ్రహ ధ్వంసానికి పాల్పడగా ఈ అంశాన్ని రాష్ట్ర వ్యాప్తంగా హోరెత్తించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధ్వంసమైన విగ్రహ స్థానంలో పోలీసులు కొత్త విగ్రహాన్ని పునః నిర్మించగా జ్యోతిబాపూలే విగ్రహానికి దాసు సురేశ్ పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించి దుండగులను శిక్షించాల్సిందిగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలన జ్యోతిబా పూలే భవనం నుండే కొనసాగుతుందనీ కావున ఈ విధ్వంసాన్ని ప్రజాపాలనపై దాడిగా భావిస్తున్నామన్నారు. దుండగులను 24 గంటల్లో అరెస్టు చేసి వారిని శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీజేపీ వరంగల్ ఈస్ట్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి కుసుమ సతీష్, బీసీ నాయకులు ఆడెపు రవీందర్, వద్నాల నరేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గాజు యుగేందర్ యాదవ్, వరంగల్ జిల్లా ఇంచార్జి వడ్డె మానుకోట తిరుపతి, మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గండి వీరేందర్ గౌడ్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కొండ శ్రీశైలం పాల్గొన్నారు.

# నిర్మాణం సరే! దుండగులను గుర్తించి శిక్షించరా..?

### మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

### డీబీఎఫ్ ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశాయిపేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని, నిన్న అదే స్థలంలో పూలే విగ్రహాన్ని స్థానిక జిల్లా పోలీస్ యంత్రాంగం పునర్నిర్మాణం చేయడం దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) హర్షిస్తుందని, నిర్మాణం సరే, మరి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేశాయిపేట గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు విద్యను అంకురార్పణ చేసిన పుణ్య దంపతులు మహాత్మా జ్యోతి రావ్, సావిత్రీ బాయి పూలే అన్నారు. దేశంలో ఉన్న నిమ్న జాతి వర్గాలకు చదువు నేర్పించి చదువుల తల్లి సావిత్రి బాయి పూలేగా, భారత దేశ తొలి ఉపాధ్యాయురాలుగా పేరొందారన్నారు. వారి త్యాగం వెలకట్టలేనిదన్నారు. పూలేలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటన్నారు. దేశ వ్యాప్తంగా మహనీయులైన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న దండగులైన మానవ మృగాలను గుర్తించి కఠినంగా శిక్షించి, మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యాత్రంగాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ప్రజావాణి దరఖాస్తును పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ కే.సత్య పాల్ రెడ్డిలతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ-3, పెన్షన్లు-4, ఇందిరమ్మ ఇళ్ల-2, ఇతర శాఖలకు సంబంధించినవి-2, మొత్తం 11 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ అప్పయ్య, డీసీఓ సర్దార్ సింగ్, డీఈఓ పాణిని, డీపీఓ దేవ్ రాజ్, డీడబ్ల్యూఓ శిరీష, డీసీఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, డీఎండీసీఎస్ఓ రాంపతి, డీఏఓ సురేష్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం గ్రామంలో ముఖ్యఅతిథి శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ క్రీడల బహుమతి ప్రధాన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ మాట్లాడుతూ దివంగత నందన్ స్మారకార్థం వారి తల్లిదండ్రులు క్రీడలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కరీంనగర్ జిల్లాకు, రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతుండడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు క్రీడలను దేశవ్యాప్తంగా ప్రోత్సహిస్తుందని డాక్టర్ రామకృష్ణ తెలిపారు. యువతీ, యువకులు క్రీడల వైపు మొగ్గుచూపి వచ్చే ఒలంపిక్స్ లో భారతదేశం కలలుగన్న మెడల్స్ ను తప్పకుండా సాధిస్తారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. శంకరపట్నం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన ఆచార్య గడ్డం భాస్కర్



**వరంగల్ వాయిస్, రేగొండ :** మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేగొండ మండలంలో కేక్ కట్ చేసి, పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆచార్య గడ్డం భాస్కర్ మాట్లాడుతూ వ్యక్తిత్వ సంపన్నుడు, రాజకీయ విలువల కోసం గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం నిరంతరం కొనసాగాలనే లక్ష్యంతో దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ పయనంలో ఎన్నో ఒడిదొడుకులు, అవమానాలు, అవహేళనలను లెక్క చేయక, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో మధుసూదనాచారి ముందుకు సాగారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యునిగా సేవలు అందించి కేసీఆర్ ఆదేశాలను పాటిస్తూ క్రమశిక్షణ గల నాయకుడిగా ఎదిగారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి శాసనసభాపతిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఆపదవికే వన్నెతెచ్చి తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నారని తెలిపారు. తన రాజకీయ జీవితంలో అనేక పదవులు పొందినప్పటికి సామాన్య ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ నిరంతరం అలుపెరగని సామాజిక సేవ చేస్తూ, 68 సంవత్సరాలు పూర్తిచేసుకొని ఆదివారం శాసనసభ మండలిలో ప్రతిపక్షనేతగా బాధ్యతుల స్వీకరిస్తూ తన జన్మదినాన్ని ప్రజల మధ్యన జరపుకుంటున్న జనహిత నేతకు గడ్డం భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేగొండ మండలంలో కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చి పండ్లను పంపిణీ చేశారు. అలాగే మధుసూదనాచారి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆచార్య గడ్డం భాస్కర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లెంక రాజిరెడ్డి, భిక్షపతి, సదానందం, నర్సింగరావు, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఢిల్లీ యూనివర్శిటి అధ్యాపకుడు, కవి, రచయిత, సామాజిక హక్కుల కార్యకర్త ప్రొ. జీఎన్ సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటని దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ అదాలత్ సెంటర్ లోని కాళోజీ విగ్రహం వద్ద దేవా, తెరసం ఆధ్వర్యంరో జరిగిన కార్యక్రమంలో కవులు, రచయితలు, దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయులు కామ్రెడ్ సాయిబాబాకు నివాళి అర్పించి మాట్లాడారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు జీవితాంతం పోరాడిన మానవతావాది ప్రొ.సాయిబాబా అని, జైలు జీవితాన్ని అనుభవించినా చివరిదాకా ప్రజల పక్షాన నిలబడ్డారని అన్నారు. ప్రశ్నించడంతో పాటు నమ్మిన ఆశయం, సిద్ధాంతం కోసం పనిచేశాడని పేర్కొన్నారు. 90శాతం అంగవైకల్యం ఉన్న సాయిబాబాపై టెర్రరిస్టు నెపంతో 2014 నుంచి ఉపాచట్టాన్ని ప్రయోగించి దీర్ఘకాలం జైలులో నిర్భందించినా చివరికి నిర్దోషిగా విడుదలైనప్పటికి అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కవులు వల్లంపట్ల నాగేశ్వరావు, అస్నాల శ్రీనివాసు, మిట్టపల్లి శివాజీ, వాసుదేవరెడ్డి, సీహెచ్ లింగారావు, వలబోజు రాంబ్రహ్మాచారీ, గన్ రెడ్డి యాదిరెడ్డి, పొలసాని వెంకన్న, సీహెచ్ రాజయ్య, పిట్ట సాంబయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న సీఎం కప్ క్రీడాజ్యోతి

## స్వాగతం పలికిన జిల్లా స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ అధికారులు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లిలోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు టార్చ్ ర్యాలీ సాగింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని జెండా ఊపి క్రీడాకారుల టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్ నెలలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందన్న ఎమ్మెల్యే తెలిపారు. నేడు చేపట్టిన ర్యాలీ ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కల్పించడమే ముఖ్య లక్ష్యమన్నారు. ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు, అధికారులకు, కాంగ్రెస్ నేతలకు, పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ములుగు జిల్లాకు క్రీడాకారుల టార్చ్ ర్యాలీ బయలుదేరి వెళ్లింది.

# అర్జీలను సకాలంలో పరిష్కరించండి



**వరంగల్ వాయిస్, బల్దియా :** ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా ఇంజినీరింగ్-06, హెల్త్ అండ్ సానిటేషన్-05, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)-02, టౌన్ ప్లానింగ్-39, మంచినీటి సరఫరా-04 మొత్తం 56 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్ ఫిర్యాదుపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్, చంద్ర రాజయ్య, సీఎంహెచ్ఓ డా.రాజిరెడ్డి, సీహెచ్ఓ రాజేశ్, హెచ్ఓ రమేష్, డీఎఫ్ఓ శంకర్ లింగం, టీపీఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి సీపీ రవీంద్ర, డిప్యూటీ కమిషనర్లు కృష్ణా రెడ్డి, ప్రసన్న రాణి, టీఓ బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ఆవులు మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్ష బీభత్సానికి పిడుగు పడి మూడు ఆవులు మృతి చెందిన విషాద సంఘటనజిల్లాలోని బలరాం తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన పెద్దపులి ఫకీరాకు చెందిన కొట్టంపై పిడుగు పడి కొట్టంలో కట్టేసి ఉన్న మూడు ఆవులు మృతి చెందాయి. ఫకీర జీవనాధారమైన ఆవులు మృతితో 1 లక్ష 60 వేల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధిత రైతు కన్నీరు మున్నీరయ్యారు. ఒకే రైతుకు చెందిన మూడు ఆవులు కొట్టంలో విగతజీవులై పడి ఉండడాన్ని చూసిన స్థానికులు సైతం విలపించారు. రెవిన్యూ, వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంబధిత అధికారులకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన ఆవులను పరిశీలించి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి బాధిత రైతును ఆదుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

# సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

## కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు మహెూత్సవం-2024 లో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా బీజపీ కార్యాలయం ధర్మారంలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశం వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ పార్టీ మరింత బలపడేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలోని గ్రామాల వారీగా పార్టీని మొదటి స్థానంలో తీసుకెళ్లేలా పోలింగ్ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే సాధనంగా ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి నాయకుడు భాగస్వామ్యమై, అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ మరో వందమందిని సభ్యుడిగా చేర్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పత్రికా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాజపా సభ్యత్వ నమోదు ఒక ఏడాది ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు. 15 లక్షల సభ్యత్వాలు వచ్చాయి, మరో రెండు నెలల పాటు సభ్యత్వం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్ మాజీ శాసనసభ్యులు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తనేని ధర్మారావు, గోలి మధుసూదన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ శాసనసభ్యులు విజయరామారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, ఆరూరి రమేష్, ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు, శాసనసభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు, సభ్యత్వ ప్రముఖ్ లు, సహ ప్రముఖ్ లు, రాష్ట్ర, జిల్లాల పదాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను కాపాడుతున్న ప్రభుత్వం



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ఆదేశాల మేరకు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కరీంనగర్ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలను జిల్లా అధ్యక్షుడు అరుణ్ తో కలిసి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆర్టీఏ ఆక్ట్ ద్వారా ఇవ్వాల్సిందిగా కోరారు. అనంతరం డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ ల మీద చాలా భౌతిక దాడులు కుల వివక్షత మహిళల్ని వేధించడం దళితుల భూములు లాక్కోవడం దళితులపైన అక్రమ కేసుల వలన దళితులు చాలా నష్టపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర్ గారి ప్రీతమ్ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలంతా అణగారిన నిరుపేద శ్రామిక వర్గాలైన ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. అయినా కొందరు ఆధిపత్యం చెలాయిస్తూ కుల వివక్షను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.



# కెరీర్ ప్రారంభంలోనే అలాంటివి చూసా..

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. తన కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవకాశాలు కోల్పోయానని చెప్పిన రకుల్.. గతంలో ప్రభాస్ సినిమా నుంచి తనను తొలగించడం గురించి మరోసారి మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభాస్ సినిమాలో తన స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు వెల్లడిరచారు. ప్రభాస్ సరసన ఓ సినిమాలో నాకు అవకాశం వచ్చింది. ఒక షెడ్యూల్‌ను కూడా చిత్రీకరించారు. అప్పుడు నేను దిల్లీలో చదువుకుంటున్నా. దీంతో షెడ్యూల్ పూర్తి కాగానే తిరిగి దిల్లీ వెళ్లిపోయా. అక్కడికి వెళ్లాక రెండో షెడ్యూల్ కోసం ఎన్ని రోజులైనా ఫోన్ రాలేదు. నా స్థానంలో కాజల్‌ను తీసుకున్నట్లు తర్వాత తెలిసింది. నాకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆ సినిమా నుంచి తొలగించేశారు. అప్పటికే ప్రభాస్`కాజల్‌ల కాంబినేషన్‌లో ఓ సినిమా వచ్చి మంచి విజయం సాధించింది. దీంతో మరోసారి ఆ జోడి రిపీట్ అయితే బాగుంటుందని భావించిన చిత్రబృందం నన్ను తొలగించి తనను తీసుకుంది. గతంలోనూ రకుల్ నెపోటిజం కారణంగా తనకు అవకాశాలు రాలేదని వెల్లడిరచారు. సినిమా ఛాన్స్‌లు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చిలో ఇది విడుదల కానుంది.




# గంతదానికే గింత లొల్లా..

## ఎందుకింత నెగెటివీటూ అంటూ అనన్న నాగళ్ల ప్రశ్న

నటి అనన్యా నాగళ్ల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ వీడియోకు వస్తోన్న విమర్శలపై ఆమె స్పందించారు. ఎందుకింత నెగటివిటీ అంటూ అసహనాన్ని వ్యక్తంచేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించమని ఇటీవల నేనొక వీడియో షేర్ చేశా. దాన్ని కొందరు తప్పుబడుతూ విమర్శించారు. ఏదో చిన్న విషయం చెప్పా. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు. ఎందుకింత నెగిటివిటీ అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారింది. ఇటీవల ఆమె స్టా లేకుండా కొబ్బరి బొండం నీళ్లు తాగుతూ కనిపించారు. సాధారణంగా నేను స్టీల్ స్టా వెంట తెచ్చుకుంటాను. అది లేని పక్షంలో ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ఎ□`లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయని రాసుకొచ్చారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమె అభిప్రాయాన్ని తప్పుబట్టారు. 'మీ పక్కన ఉన్న ఆవిడకు ముందు చెప్పండి. ఆమె స్టాత్రో తాగుతున్నారని కామెంట్స్ చేశారు. నెటిజన్ల కామెంట్‌లకు అనన్యా కౌంటర్ ఇచ్చారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన అనన్య నాగళ్ల 2019లో విడుదలైన 'మల్లేశం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తొలి చిత్రంతోనే ఆదరణ సొంతం చేసుకున్నారు. 'ప్లే బ్యాక్', 'వకీల్‌సాబ్', 'శాకుంతలం' వంటి చిత్రాల్లో నటించారు. ఆమె నటించిన 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానుంది.

# స్టార్ హీరో మూవీల సందడి












## దసరాతో టీజర్లు, పోస్టర్ల విడుదల

దసరా సందర్భంగా పలు సినిమాల టీజర్‌లు విడుదలయ్యాయి. ఇందులో విశ్వంభర ముందుంటుంది. విర్రవీగుతున్న అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధం ఏ రూపంలో వచ్చిందో తెలియాలంటే 'విశ్వంభర' చూడాల్సిందే. చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలు. కునాల్ కపూర్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వశిష్ఠ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఉప్పలపాటి నిర్మాతలు. విక్రమ్ రెడ్డి సమర్పకులు. అనుకున్నట్టుగానే ఈ సినిమా విడుదలని, రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేశారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. ముందుగా ఈ సినిమాని క్రిస్మస్‌కు విడుదల చేయాలనుకున్న విషయం తెలిసిందే. కానీ పంపిణీదారుల కోరిక మేరకు సంక్రాంతికి వాయిదా వేస్తున్నట్టు నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'గేమ్ ఛేంజర్' వచ్చే ఏడాది జనవరి 10న విడుదల కానుంది. ఇందులో రామ్‌చరణ్‌కి జోడీగా కియారా అడ్వాణీ నటించారు.

ఇకపోతే బాలకృష్ణ 109వ చిత్రం సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబీ కొల్లి దర్శకత్వంలో... సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమా పేరుతోపాటు, టీజర్‌ని దీపావళికి విడుదల చేయనున్నట్టు చిత్రబృందం తెలిపింది. దసరా సందర్భంగా ఓ పోస్టర్‌ని విడుదల `చేశారు. అందులో బాలకృష్ణ గుర్రంపై స్వారీ చేస్తూ, రాజసంతో కనిపించారు. బాలకృష్ణ శైలి మాస్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలకృష్ణ ` బోయపాటి శ్రీను మరోసారి చేతులు కలుపుతున్నారు. విజయవంతమైన ఈ కలయికలో నాలుగో చిత్రం ఈ నెల 16న ప్రారంభం కానుంది. 'సింహా', 'లెజెండ్', 'అఖండ' తర్వాత రూపొందుతున్న ఈ సినిమాని 14 రీల్స్ ప్లస్, ఎమ్.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు.

రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మాతలు. ఇకపోతే పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'హరిహర వీరమల్లు' పనులు చకచకా సాగుతున్నాయి.ఈ సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడారు. ఆ పాటని త్వరలోనే విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. నవంబరు 10 నాటికి చిత్రీకరణ పూర్తి చేసుకోనున్న ఈ సినిమాలో పవన్‌కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తున్నారు.

కథానాయకుడు రామ్ పోతినేని 22వ చిత్రం మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కనుంది. దసరా సందర్భంగా శనివారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించింది నిర్మాణ సంస్థ. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ మహేశ్‌బాబు పచ్చిగొల్ల ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. 'రామ్ కెరీర్‌లో ఓ మైలురాయిలా నిలిచే చిత్రమిది. ఈమధ్య కాలంలో యాక్షన్ ప్రధానమైన సినిమాల్లో ఎక్కువగా నటించిన రామ్ ఇందులో ఓ విభిన్నమైన పాత్రలో సందడి చేస్తారు. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా మరో చిత్రాన్ని నిర్మిస్తోంది. 'కోహినూర్' పేరుతో రూపొందుతున్న ఈ చిత్రానికి రవికాంత్ పేరేపు దర్శకుడు. ఇదివరకు ఆయన... సిద్ధుతో కలిసి 'కృష్ణ అండ్ హిజ్ లీల' తెరకెక్కించారు.

దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. అమర్‌దీప్, లిషి గణెళిశ్ కల్లపు జంటగా సాయివర్మ దాట్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నా నిరీక్షణ'. చైతన్యవర్మ, రమ్య ప్రియ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ నివ్వగా, రాజా రవీంద్ర స్క్రిప్ట్ అందజేశారు.

పాత, కొత్తతరం నటుల మేళవింపుతో సీనియర్ దర్శకుడు పి.సునీల్‌కుమార్ రెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం 'కాక్రోచ్'. విశాఖపట్నం నేపథ్యంలో సాగే ఓ ప్రేమకథతో దీన్ని రూపొందిస్తున్నారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ కథాంశం విభిన్నంగా ఉంటుందని, ఈ కథకి 'కాక్రోచ్' అనే పేరు ఎందుకు పెట్టామన్నది తెరపైనే చూడాలన్నారు దర్శకుడు.





# పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి
- విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్రంలో పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అఖిల భారత పద్మశాలి సంఘ అధ్యక్షులు కందకట్ల స్వామి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పద్మశాలీలు మెజారిటీ వాటా కలిగి ఉన్నప్పటికీ ఐకమత్యం లోపంతో అన్నింటికీ దూరం కావాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పోపా ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమం సోమవారం కొత్తవాడ పద్మశాలి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కందగట్ల స్వామి మాట్లాడుతూ.. భవిష్యత్ రాజకీయాలకు విద్యార్థులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మరో అతిథి పద్మశాలి ప్రాంతీయ తెలంగాణ అధ్యక్షులు కమ్మర్త మురళి మాట్లాడుతూ పద్మశాలీలలో మేధావి వర్గం ఎక్కువగా ఉంటుందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీరింగ్ వృత్తిలాగే రాజకీయ వృత్తి కూడా చేపట్టాలని కోరారు. అధికారం ఉంటేనే బీసీలు కూడా ఎదుగుతారన్న విషయాన్ని మరువరాదన్నారు. విశిష్ట అతిథి శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువులో రాణించాలన్నారు. తోటి పద్మశాలి కుల బంధువులందరికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. వరంగల్ జిల్లా పోపా అధ్యక్షులు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలీల్లో ప్రతిభ కలిగిన వారు ఎక్కువ ఉంటారని, వారికి అండగా పోపా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దాదాపు 150 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడంతో పాటు వారిని ఘనంగా సన్మానించి నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ అవార్డ్స్ కమిటీ చైర్మన్ గోషికొండ సుధాకర్, పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, సాంబారి సమ్మారావు, కుసుమ సతీశ్, గుండేటి నరేంద్ర కుమార్, పోప జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, రాష్ట్ర ప్రతినిధులు మాటేటి అశోక్ కుమార్, ధర్మపురి రాజ గోవిందు, బాల్నే రామయ్య, రెడ్డి అనిల్, మెరుగు సుభాష్, గుండు రవి, మాటేటి సంతోష్, తుమ్మ రమేష్, బైరి శ్యాంసుందర్, చెన్నూరి రమేష్, గుండేటి సతీష్, వట్నాల సత్యనారాయణ, పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు వడ్నాల నరేందర్, గోరంటల రాజు, భేతి అశోక్, వంగరి వేణు, మౌళి, మంత్రి లింగమూర్తి, డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ అంబటి అజయ్, డాక్టర్ దుస్సా వినోద్, డాక్టర్ దిడ్డి నిశాంత్, డాక్టర్ అభిలాష్ ఏసీపీ సత్యనారాయణ, చిలుకమారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సమర్ధంగా చెత్త నిర్వహణ చేపట్టాలి

- ట్రాన్ ఫర్ స్టేషన్ ను పరిశీలించిన డీఎంఏ గౌతమ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ పట్టణంలో సమర్ధవంతంగా చెత్త నిర్వహణ చేపట్టాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిసిషన్ ఆఫీసర్ విపి గౌతమ్ సూచించారు. సోమవారం నగర పరిధి పోతన నగర్ లో ఉన్న లాంఢ్రో మార్ట్ ట్రాన్స్ఫర్ స్టేషన్లను మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్వహణ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కమాడ్ కంట్రోల్ సిస్టమ్ ను ఆయన పరిశీలించారు. డీఎంఏ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఏసీటీఎస్, ఎన్ఫోర్స్మెంట్ సిస్టమ్ ను పోలీసులే మానిటరింగ్ చేయాలని ఇందుకోసం అట్టి సిస్టమ్ ను వారికి అప్పగించాలని సూచించారు. దీంతో వారం రోజుల్లో పోలీసులకు అందజేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఐసీసీసీ పనితీరును వివరిస్తూ వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే, పెలికాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జీఐ ఎస్ డేటా సెంటర్ ఇన్స్పెక్షన్, కమాండ్ కంట్రోల్ సెంటర్, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఎన్విరాన్మెంటల్ సెన్సార్ సిస్టం పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీఎంఏ షాహీద్ మసూద్, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈలు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, ఇంచార్జి సీపీ రవీంద్ర రాడేఖర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, రవీందర్, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ మహేందర్, డీఎంసీ రజిత రాణి, రేణుక, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ ఆకస్మిక మృతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ (54) సోమవారం మృతి చెందారు. బ్యాక్ పెయిన్ తో ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు చికిత్స కొనసాగుతుండగానే గుండె పోటు వచ్చినట్లు వైద్యులు గుర్తించారు. అక్కడే పీసీఆర్ చేసిన వైద్యులు హుటా హుటిన దగ్గరలో ఉన్న అజర హాస్పిటల్ కు తరలించారు. అక్కడ అత్యవసర చికిత్స అందించారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మాసివ్ గా వచ్చిన గుండెపోటుతో ఆసుపత్రికి చేరుకునే సమయానికే సుభాష్ మృతి చెందారని అజర ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. భీమారం గ్రామానికి చెందిన సుభాష్ కు భార్య జ్యోతి, కుమారుడు శ్రీ చంద్ ఉన్నారు. ఆయన అంత్యక్రియలు సాయంత్రం వారి స్వగ్రామంలో నిర్వహించారు.

### అందరి బంధువు..

మృదు స్వభావి.. అందరిని చిరునవ్వుతో పలకరించే సుభాష్ కు అందరి వాడన్న పేరుంది. అందుకే ఆయన మరణ వార్త తెలియగానే పెద్ద ఎత్తున పాత్రికేయులు అజర ఆసుపత్రికి చేరుకున్నారు. కన్నీళ్లతో నివాళులర్పించారు. జర్నలిస్ట్ సుభాష్ జోహార్ అంటూ నినదించారు. మిత్రులారా ..ఇక సెలవంటూ మమ్మల్ని విడిచి వెళ్లావా అంటూ రోదించారు. 16 సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి దిన పత్రికలో రిపోర్టర్ గా సేవలందించిన ఆయన అనేక అంశాలపై వార్తా కథనాలు రాసి పలువురి ప్రశంసలు పొందారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే-143 హనుమకొండ జిల్లా కార్యదర్శిగా జర్నలిస్టుల సమస్యల కోసం జరిగిన ఆందోళనల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. జర్నలిస్ట్ ల పరపతి సంఘం బాధ్యుడిగా కొనసాగుతున్నాడు.

### పలువురి సంతాపం..

సుభాష్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి.వేణు మాధవ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి తీవ్ర సంతాపం తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సుభాష్ అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా కొనసాగుతూనే పాత్రికేయుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఆయన మృతి సమాజానికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అదే విధంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పంకెర్ల కుమారస్వామి యాదవ్ తన ప్రఘాడ సంతాపం ప్రకటించారు. సుభాష్ గౌడ్ గుండెపోటుతో మరణించడంపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేనికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.







# అట్టహాసంగా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

ముఖ్యఅతిథిగా కడియం శ్రీహరి హాజరు

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్యతోపాటు డైరెక్టర్లను శాలువాలాతో, పూలమాలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు వేసుకోబోతున్నామని పేర్కొన్నారు. ఈ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే పాతవారికి, కొత్తవారికి సమన్యాయం చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఉండబోతున్నాయని తెలియజేశారు. ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన సేవలు అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com